సమగ్ర సర్వేకు ప్రజలంతా సహకరించాలి

మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మణికొండ, నవంబర్ 6: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ,కులసర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించి విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. నియోక వర్గ పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట కమ్యూనిటీహాల్‌లో బుధవారం ఇంటింటి సమగ్ర సర్వే కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సర్కారు ప్రజాభి ప్రాయాన్ని గౌరవిస్తూ సమగ్ర సర్వేను చేపట్టిందన్నారు. ఈ కార్య క్రమంలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, చైర్‌ప ర్సన్ మైలారం నాగపూర్ణ,వైస్ చైర్మన్ విజయబాబు, కౌన్సిలర్లు దుర్గేష్, శివారెడ్డి, శ్రీకాంత్, ప్రవీణ్, లక్ష్మీప్రవళిక, సునీత, అమరేం దర్‌రెడ్డి, డీఈ నరేష్, ఏఈ శ్రీనివాస్, మేనేజర్ యోగేష్‌నా యక్,నాయకులు పాల్గొన్నారు.

● ప్రతి ఇంటికి వెళ్లాలి

మైలార్‌దేవ్‌పల్లి: కుల గణనలో ప్రజలంతా పాల్గొని తమ వివరాలను నమోదు చేయించుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్ ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యే పాల్గొని సమగ్ర కుటుంబ సర్వే వివరాలు నమో దు చేశారు.అనంతరం ఇంటింటికి డోర్‌కు స్టిక్కర్‌ను అతికించారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్ నవనీతా, ఎస్‌హెచ్‌జీ మెంబర్లు, సూపర్‌వైజర్లు బాల నర్సింహ, టీ మహేందర్ పాల్గొన్నారు.

● కులగణన సర్వే ప్రారంభం

బంజారాహిల్స్: ప్రభుత్వం చేపట్టిన కుల,రాజకీయ సామాజిక సర్వే కార్యక్రమం బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ డివి జన్ల పరిధిలో ప్రారంభమైంది. బంజారాహిల్స్‌లోని ఎన్‌బీటీనగర్, ఎన్‌బీనగర్, శ్రీరాంనగర్ తదితర ప్రాంతాల్లో సిబ్బంది సర్వే ప్రారం భించి ఇండ్లకు స్టిక్కర్లు వేస్తున్నారు.

● సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

జూబ్లీహిల్స్: రహ్మత్‌నగర్ డివిజన్‌లో 19 వ సర్కిల్ డీసీ జాకియా సుల్తానా, కార్పొరేటర్ సీఎన్ రెడ్డితో కలిసి సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా కార్పొరేటర్ కుటుంబ వివ రాలను డీసీ, ఇతర అధికారులతో కలిసి నమోదు చేసి ఇంటి గోడపై సర్వే స్టిక్కర్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజ్ కుమార్, డీపీఓ వెంకట కిషన్ రావు, డీఈ భానుచందర్ పాల్గొన్నారు.

● ఇంటింటి సర్వేను సమర్ధవంతంగా చేపట్టండి

బండ్లగూడ: ఇంటింటి సర్వేను సమర్ధవంతంగా చేపట్టాలని బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతాప్రేమ్‌గౌడ్ అధికారులకు సూచించారు. అనంతరం ఎన్యుమరేటర్‌కు తమ సమాచారం అందజేశారు.

● సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

శంషాబాద్ రూరల్: సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించా లని శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి సూచించారు. శంషాబాద్ మున్సిపాలిటీలోని 19వ వార్డులో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను కమిషనర్ సుమన్‌రావుతో కలిసి పరిశీలించారు. మున్సిపాలిటీలోని 25 వార్డులలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహి స్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సంజేయ్‌యా దవ్, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

● ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ సర్కిళ్లలో సర్వే షురూ

ఖైరతాబాద్ : ఖైరతాబాద్ సర్కిల్‌లో 438, జూబ్లీహిల్స్ సర్కిల్‌లో 422 మంది ఎన్యూమరేటర్లు ఈ సర్వేలో నిమగ్నమయ్యారు. ప్రతి ఇంటికి వెళ్తూ కుటుంబ సభ్యుల వివరాలను అడిగి నమోదు చేస్తు న్నారు. మొదటి రోజు సర్కిల్ 17లో 7,500, సర్కిల్ 18 పరిధిలో 6వేల మంది వివరాలను సేకరించారు.

● మేయర్ నివాసం వద్ద సమగ్ర కుటుంబ సర్వే

బంజారాహిల్స్: తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా బంజారాహిల్స్‌లోని జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నివాసానికి వచ్చిన ఎన్యూమరేటర్లు ఆమె ఇంటికి స్టిక్కర్లు అందించ డంతో పాటు వివరాలు సేకరించారు. ఈ సర్వేలో సేకరించిన వివ రాలు ఎంతగానో ఉపయోగపడతాయని మేయర్ విజయలక్ష్మి అన్నారు.

కోకాపేట కమ్యూనిటీ హాల్‌లో ఇంటింటా సమగ్ర సర్వే పత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ , నాయకులు, అధికారులు

బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఎన్‌బీటీనగర్‌లో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది

ఎన్యూమరేటర్లకు తన కుటుంబ వివరాలు తెలిపిన మేయర్ గద్వాల విజయలక్ష్మి

కార్పొరేటర్ సీఎన్ రెడ్డి కుటుంబ వివరాలు నమోదు చేస్తున్న డీసీ జాకియా సుల్తానా, జీహెచ్‌ఎంసీ అధికారులు.

బండ్లగూడలో ఇంటింటి సర్వేను ప్రారంభిస్తున్న మేయర్ లతాప్రేమ్‌గౌడ్

సోమాజిగూడలో జరిగిన సర్వేలో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి

మహిళల స్వయం ఉపాధికి 'ఇండీస్' చేయూత

శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఇండీస్ ఫౌండేషన్ డైరెక్టర్ దివ్య, పాల్గొన్న నిర్వాహకులు

మణికొండ,నవంబర్ 6 : మహిళలు స్వయం స్వాలం బన సాధించాలనే సంకల్పంతో ఇండీస్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ చేయూతనందించేందుకు సిద్ధంగా ఉందని డైరెక్టర్ జి.దివ్య అన్నారు. బండ్లగూడ మున్సి పల్ జాగీర్ పరిధిలోని పీరంచెరువు జేఎన్‌ఎన్‌యూ ఆర్‌ఎం గృహాల్లో నివాసముంటున్న 30మంది మహి ళలకు ఇండీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా టైల రింగ్, బ్యూటీషియన్‌ల్లో శిక్షణ కార్యక్రమాలను ఆమె బుధవారం ప్రారంభించారు. ఆసక్తిగల మహిళలు శిబి రాన్ని సద్వినియోగపర్చుకుని భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఇండీస్ గ్రూప్ డైరెక్టర్ జగన్‌మోహన్ రెడ్డి, సంస్థ ప్రచార కర్త రాంబాబు,నిర్వాహణ బాధ్యులు సుధా, శ్రీదేవి,అపరాజిత,చంద్రకళ, వీణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

బండ్లగూడ,నవంబర్ 6: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసు కోవాలని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు.బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీఅండ్‌టీ కాలనీ బీ బ్లాక్‌లో రూ. 31ల క్షలతో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆమె బుధవారం పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరి త గతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.

స్పా సెంటర్ పై సీసీఎస్ పోలీసుల దాడి

వెంగళరావునగర్, నవంబర్ 6: స్పా సెంటర్ ముసు గులో వ్యభిచారం నిర్వహిస్తున్న కేంద్రంపై సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. నిర్వాహకురాలితో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ ఘటన ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. భార్యాభర్తలైన కె.సంధ్య(32), కె.నరేశ్ (32) ఎస్ఆర్ నగర్‌లో వీఆర్ యూనిసెక్స్ అండ్ స్పా పేరుతో మసాజ్ సెంటర్‌ను నిర్వహిస్తు న్నారు. కాగా, నిబంధనలకు విరుద్ధంగా ఈ సెంట ర్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే విస్వసనీయ సమాచారం మేరకు ఎస్ఆర్ నగర్ పోలీసులతో కలిసి సీసీఎస్ పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. నిర్వా హకుడైన కె.నరేశ్ పారిపోగా.. అతడి భార్య సంధ్య, విటులుగా వచ్చిన సంతోష్ దాస్(38), ఎస్.రామరా జు(37)తో పాటు మరో యువతి(25)ని అరెస్టు చేశారు. నిందితులను విచారించగా.. వ్యభిచారం నిర్వ హిస్తున్నామంటూ అంగీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశంసాపత్రం అందజేత: చోరీ అయిన,పోగొట్టు కున్న సెల్‌ఫోన్ల రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎస్.ఆర్.నగర్ ఇన్‌స్పెక్టర్ టి.శ్రీనాథ్ రెడ్డిని డీజీపీ జితేందర్ అభినందించారు. ఎస్.ఆర్.నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో 2023 ఏప్రిల్ నుంచి ఈ ఏడాది అక్టోబర్ వరకు 1238 సెల్ ఫోన్లు ట్రేస్ అయ్యాయి. అందులో 542 సెల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకుని యజమానులకు అందజేశారు.
– వెంగళరావునగర్, నవంబర్ 6

వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు

మరింత బలోపేతం : మంత్రి తుమ్మల

రాష్ట్రంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలను మరింత బలోపేతం చేయాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు .బుధవారం తన చాంబర్‌కు రాజేంద్రనగర్ సహకార సంస్థ (ఐ సీఎం) డైరెక్టర్ డా. గణేషన్‌ను ,ప్రోగామ్ డైరెక్టర్ డా. శ్రీనివాస్‌ను పిలిపించి రాష్ట్రంలో వ్యవసాయ మార్కె టింగ్ కమిటీల నిర్వాహణ , యువత, గిరిజన ప్రాంతాల స్థితిగతులు, కేంద్ర సంస్థల సహకారం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం డైరెక్టర్‌ను అభినందించి సన్మానించారు.
– వ్యవసాయ యూనివర్సిటీ , నవంబర్ 6

మైలార్‌దేవ్‌పల్లిలో..ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ కుటుంబ సర్వే వివరాలు సేకరిస్తున్న ఉప కమిషనర్ రవికుమార్

శంషాబాద్ మున్సిపాలిటీలో ఇంటికి స్టికర్ అంటిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, తదితరులు

గుంతలు పడ్డ రోడ్లు... నిద్రమత్తులో అధికారులు

గోతులమయంగా మారిన రోడ్లే కారణంగా వాహనదారులు అనేక ప్రమాదాలకు గురవుతున్నా.. అధికారులు నిద్రమత్తులో ఉన్నారని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో కాటేదాన్ నుంచి రామ్‌చరణ్ ఆయిల్ మిల్, మధుబన్ కాలనీ, శ్రీరామ్‌నగర్ కాలనీ ప్రధాన రహదారిపై ఏర్పడిన గోతుల వల్ల వాహనదారులకు జరుగుతున్న ఇబ్బందుల దృశ్య బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి.. మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖాజా, టి.నిరంజన్, మల్లారెడ్డి, నరేష్, హర్ష, కృష్ణ, ప్రభు తదితరులు పాల్గొన్నారు. – మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 6

భవిష్యత్తు తరాల కోసం నీటిని సంరక్షిద్దాం

సిటీబ్యూరో/వెంగళరావునగర్, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ) : భవిష్యత్ తరాల కోసం నీటి సంరక్షణపై దృష్టి సారించాలని భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగ న్నాథం తెలిపారు. ఖైరతాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ'పై సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ హైడ్రోలోజి ప్రాజెక్టు ద్వారా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జగ న్నాథం మాట్లాడుతూ.. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు లేనందున ప్రతీ వర్షపు నీటి బొట్టును ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలుగా మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్క రికి ఉందన్నారు. నగరంలో ప్రతీ ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించేలా తల్లిదండ్రులకు పిల్లలు చెప్పాలన్నారు. అనంతరం సీడ్ స్వచ్ఛంద సంస్థ సీఈఓ నాగబ్రహ్మ చారి మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు నీటి కష్టాలు ఉండకూడదంటే భూగర్భ జలాలపై అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో భూగర్భ జలశాఖ జియాలజిస్టు సంధ్య, సీడ్ స్వచ్ఛంద సంస్థ రవీ శ్రీధర్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

నియామకం: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఖైరతాబాద్ నియోజకవర్గం కో-కన్వీనర్‌గా నియమితులైన జెట్టి విజయ్ కుమార్‌కు బుధవారం బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 11లోని ఫోరం ఉపాధ్యక్షుడు ఇందర్‌కుమార్ నియామక పత్రం అందజేశారు.– బంజారాహిల్స్,నవంబర్

విద్యార్థుల భవితకు ఎన్‌సీసీ దిక్సూచి

హిమాయత్‌నగర్: చదువుతో పాటు సేవ చేయాలనే ఆకాంక్ష ఉన్న విద్యార్థులకు ఎన్ సీసీ వారి భవితకు దిక్సూచిగా నిలుస్తుందని బాబూ జగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ తెలి పారు.బుధవారం నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్య క్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ ప్రాధాన్యత ఇచ్చే విద్యార్థులలో జాతీయభావం,సేవాధర్మం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యా పకులు లక్ష్మీనారాయణ,డాక్టర్ జె.గంగా ధర్,డాక్టర్ వై.ఉమా,ఎన్.వి.లక్ష్మీనారా యణ,డాక్టర్ సూర్యకుమారి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

జూబ్లీహిల్స్,నవంబర్ 6 : విద్యుత్ లైన్ల నిర్వహణ పనులు, చెట్ల కొమ్మల తొల గింపు కారణంగా గురువారం 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తనున్నట్లు సీబీడీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కమాండ్ కంట్రోల్ సబ్ స్టేషన్.. గోల్డెన్ టెంపుల్ ఫీడర్ పరిధిలోని శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్, అక్బరుద్దీన్ ఒవైసీ హౌస్ ప్రాంతాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.. లుసిడ్ హాస్పటల్ ఫీడర్ పరిధిలో మా టీవి, సినిమ్యాక్స్, లుసిడ్ హాస్పటల్ ప్రాంతాలలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ్‌నగర్ సబ్‌స్టేషన్.. జవహర్ నగర్ ఫీడర్ పరిధిలోని కళ్యాణ్ నగర్, జవహర్ నగర్, మధురానగర్ ప్రాంతా లలో ఉదయం 10 నుంచి మధ్యా హ్నం 1 గంట వరకు.. కృష్ణానగర్ ఫీడర్ పరిధిలోని రహ్మత్‌నగర్, అమర్ పాయింట్ హోటల్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు.

పాత గాంధీ మెడికల్ కాలేజీని అభివృద్ధి చేయాలి

తెలంగాణ టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వీఎస్.బోస్

హిమాయత్‌నగర్,నవంబర్6: బషీర్ బాగ్‌లో ఉన్న పాత గాంధీ మెడికల్ కాలేజీతో పాటు సచివాలయం దగ్గ రలో ఉన్న రిట్జ్ హోటల్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం బడ్జెట్ కేటా యించాలని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్య క్షుడు వీఎస్.బోస్ బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు.రిట్జ్ హోటల్‌కు 6 ఎకరాలు,పాత గాంధీ మెడికల్ కాలే జీకి 6 ఎకరాల స్థలం ఉందని వాటిని ప్రజలకు ఉపయోగపడేందుకు అభి వృద్ధి చేయాలన్నారు. అంతేకాకుండా కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రయాణికుడిలా నటించి.. డబ్బు లాక్కొని పరార్

వెంగళరావునగర్: ప్రయాణికుడిలా నటించిన దుండగుడు.. బస్సు కోసం వేచి చూస్తున్న వ్యక్తి చేతిలో ఉన్న డబ్బు లాక్కొని పరారయ్యాడు. ఈ ఘటన ఎస్ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మాదాపూర్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డి.వెంకటేశ్ కోనసీమ జిల్లాకు వెళ్లేందుకు ఈ నెల 4న ఓ ప్రైవేట్ ట్రావెల్స్‌లో టికెట్ బుక్ చేసుకున్నాడు. రాత్రి 10.30 గంటలకు బస్సు బయలుదేరే సమయానికి ముందు మెట్రో రైల్‌లో మాదాపూర్ నుంచి అమీర్‌పేటకు చేరుకున్నాడు. అమీర్‌పేట లోని పంజాబ్ నేషనల్ బ్యాంకు ఏటీఎం నుంచి రూ.38 వేల నగదు డ్రా చేశాడు. ఆ డబ్బును జేబులో పెట్టుకుని ఎస్ఆర్ నగర్‌లోని మెట్రో పిల్లర్ నంబర్ 1059 వద్ద బస్సు కోసం వేచి ఉండగా.. ఓ వ్యక్తి వచ్చి పరిచయం చేసుకున్నాడు. తాను వాష్ రూంకు వెళ్లివస్తానని, అంత వరకు తన బ్యాగును చూసుకోవాలని వెంకటేశ్‌కు చెప్పి వెళ్లాడు. ఆ తర్వాత వెంకటేశ్ తన జేబులోని నగదును సరిచేస్తుండగా అక్కడికి వచ్చిన ఆగంతకుడు అతడి చేతిలోని డబ్బును లాక్కొని పారిపోయాడు. బాధితుడు ఎస్ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సస్యరక్షణ కోసమే 'మొబైల్ యాప్'

- ఆదర్శ రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు
- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా వ్యవసాయశాఖ అధికారి నరసింహారావు

రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ క్షేత్రంలో రైతులకు సస్యరక్షణ యాప్‌తో అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు తదితరులు

మణికొండ, నవంబర్ 6 : ఆధునిక యుగంలో వ్యవసాయాన్ని మరింతగా విస్త రింపజేయాలనే సంకల్పంలో భాగంగా పంట రోగాలను ముందుగానే గుర్తించేం దుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మొబైల్‌యా ప్‌ను ప్రవేశపెట్టిందని రైతులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకొని దిగుబడు లను పెంచాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు అన్నారు. రాజేంద్ర నగర్‌లోని రైతు శిక్షణ కేంద్రంలో బుధ వారం కేంద్ర సమగ్ర సస్య రక్షణకేంద్రం ఆధ్వర్యంలో ఎన్‌పీఎస్‌ఎస్ మొబైల్ యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కార్య క్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 10 మంది ఆదర్శ రైతులకు మొబైల్‌యాప్ ద్వారా కలిగే ఉపయోగాలను పంట పొలాల వద్ద వినియోగించి అవగాహన కల్పించారు. ఈ యాప్‌తో పంటలకు చీడ, పీడలను ఏవి ధంగా గుర్తించవచ్చు, వాటి మీద ఎలా నిఘా పెట్టి నివారణోపాయం పొందే అంశా లను వివరించారు. పంటలకు వచ్చిన రోగా లను ముందుగానే యాప్‌తో గుర్తించి వాటికి అవసరమైన మందులను సైతం యాప్ ద్వారా తెలుసుకునే వీలుకలిగి ఉందన్నారు. సత్వర నివారణ చర్యలతో పాటు రాబోయే కాలంలో వచ్చే చీడ, పీడలను గుర్తించి తెలు సుకునే అవకాశం ఉందని వివరించారు. ఇలాంటి అధునాతన పద్ధతులను వినియో గించి రైతులు అధిక దిగుబడులు పొందవ చ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర సమగ్ర సస్య రక్షణ అధికారులు వెంకట్‌రెడ్డి, ఉదయ్ శంకర్, శ్వేత, సుధ, వ్యవసాయ ఉప అధి కారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలోచించే తత్వాన్ని పెంపొందించాలి

వ్యవసాయ యూనివర్సిటీ, నవంబర్ 6 : విద్యార్థులు బాగా చదువుతూ..విజ్ఞానం, వికాసం కోసం అవసరమైతే ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం రిటైర్డ్ ఉపకులపతి డా. పార్థసారథి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ఉద్యాన కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల కెరీర్ ఆపర్చునిటీస్ అండ్ డిజిటల్ రెవల్యూషన్ ఇన్ హార్టికల్చర్ అనే అంశంపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి విద్యార్థి కేవలం మార్కుల కొరకే కాకుండా విజ్ఞానం కోసం ప్రతి అంశాన్ని లోతుగా ఆలోచిస్తూ వివ రణాత్మకంగా ముందుకు నడవాలన్నారు. భవిష్యత్‌లో ఉద్యాన రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వస్తాయని, శాస్త్ర సాంకే తికంగాను నూతన ఆవిష్కరణలు వస్తాయని వివరించారు. కార్య క్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్ డాక్టర్. విజయ , ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డా. ప్రశాంత్, మూలాల ఉద్యాన కళాశాల అసో షియేట్ డీన్ చినా నాయక్, కళాధర్ బాబు, అశ్వినికుమార్, శ్రీని వాస్, నిరోష, సంతోషిని, మమత, లావాణ్య , బోధన, బోధనే తర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపకులపతి డా. పార్థసారథికి మొక్కను అందజేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

మహిళకు పురుడు పోసిన 108 సిబ్బంది

పురిటి నొప్పులతో బాధపడుతున్న యువతిని 108 వాహనంలో నార్సింగిలోని ఓ దవాఖానకు తీసుకురాగా..ఆమెను నీలోఫర్‌కు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో హైదరాబాద్‌లోని నీలోఫర్‌కు తీసుకెళ్తుండగా నొప్పులు ఎక్కువ కావడంతో..108 సిబ్బంది పురు డుపోశారు. బహుమ్మ బేగం పండంటి బిడ్డకు జన్మ నిచ్చింది. తల్లి, బిడ్డా క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు. –మణికొండ, నవంబర్ 6:

మహారాష్ట్రలో పద్మశాలి అభ్యర్థులను గెలిపించాలి

నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో నియామక పత్రాలను అందజేస్తున్న బోల్ల శివ శంకర్

హిమాయత్‌నగర్,నవంబర్ 6: మహారాష్ట్రలో జరిగే ఎన్నికల్లో పోటీ చేస్తున్న ముగ్గురు పద్మశాలి అభ్యర్థులను గెలిపించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని పలువురు వక్తలు పిలుపు నిచ్చారు.బుధవారం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో మహారాష్ట్ర సోలాపూర్ ఎన్ని కల ప్రచార కార్యాచరణ సన్నాహక సమావేశం జరిగింది. అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షుడు బోల్ల శివశంకర్ మాట్లాడుతూ ఆ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో పోటీ చేసే పద్మశాలి అభ్యర్థులను గెలి పించుకునే బాధ్యత పద్మశాలీలకు ఉందన్నారు.

బైక్ ఢీ : హోంగార్డుకు గాయాలు

బంజారాహిల్స్,నవంబర్ 6: ట్రాఫిక్ సిగ్నల్ వద్ద విధులు నిర్వహిస్తున్న హోంగార్డును బైక్ ఢీకొట్టడంతో గాయపడిన ఘటన బంజారా హిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. చింతల్ సమీపంలోని శ్రీరాం నగర్‌కు చెందిన జి.శ్రీనివాస్ అనే హోంగార్డు గత నెల 19న బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3 లోని సాగర్ సొసైటీ సిగ్నల్ వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో వేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టింది. గాయపడిన శ్రీనివాస్ ఆస్ప త్రిలో చేరి చికిత్స పొందాడు. కాగా రోజులు గడిచినా నొప్పి తగ్గకపోవడంతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరగా కాలిలోని లిగ్మెంట్,.బోన్ దెబ్బతిన్నాయని తేలింది. ఈ మేరకు బాధి తుడు బుధవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బైక్ నడిపించిన మల్కాజిగి రికి చెందిన దివ్యాంశ్ భాటి మీద బీఎన్ఎస్ 125(ఏ) సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్,నవంబర్ 6: అపార్ట్‌మెంట్ పార్కింగ్ విషయంలో రోజూ గొడవలు పడు తుండడంతో పాటు సెక్యూరిటీ గార్డుల మీద దాడికి పాల్పడిన వ్యక్తిపై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ట